ప్రజాశక్తి
మంగళవారం 3 జనవరి 2023 8 పేజీలు


ప్రకాశం


బాపట్ల

'వెలుగొండ' ప్రాజెక్టు నిర్వాసితుల

తుది జాబితా విడుదల

- అర్హత ఉండీ జాబితాలో లేకపోతే..
  పది రోజుల్లో అర్జీ అందజేయాలి
- స్పెషల్ కలెక్టర్ సరళావందనం



మాట్లాడుతున్న స్పెషల్ కలెక్టర్ సరళావందనం

ప్రజాశక్తి-మార్కాపురం

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామాల నిర్వాసితుల తుది జాబితా తయారైంది. కంభం, మార్కాపురం యూనిట్ల పరిధి లోని తుది జాబితాలను వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ ఎం.సరళావందనం, మార్కాపురం సబ్ కలెక్టర్ ఎస్.మాధవన్ సోమవారం వెల్లడించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ జాబితాను విడుదల చేశారు. మార్కాపురం యూనిట్ పరిధిలోని సుంకేసుల, కలనూతల, గుండంచెర్ల, చింతలముడిపి, కాటంరాజుతండాల్లో నిర్వాసితులు 2,224 మంది ఉన్నట్లు తెలిపారు. కంభం యూనిట్ పరిధిలోని గొట్టిపడియ, అక్కచెరువు తండా, లక్ష్మిపురం, సాయిరాంనగర్, క్రిష్ణానగర్, రామలింగేశ్వరపురం గ్రామాల్లో 2,647 మంది నిర్వాసితులు ఉన్నట్లు జాబితాలో వెల్లడించారు. ఈ సందర్భంగా సరళావందనం మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నారు. నిర్వాసితుల జాబితాలో అర్హత ఉండీ... పేరు లేకపోతే తగిన ఆధారాలతో పది రోజుల్లో అర్జీ అందజేయాలన్నారు. ఈ విధంగా అందిన అర్జీలపై విచారణ చేపడతామన్నారు. అర్హత ఉండీ జాబితాలో పేరు లేని వారికి న్యాయం జరుగుతుందని చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల్లోని నిర్వాసితులు జాబితాను పరిశీలించుకోవాలన్నారు. ప్రస్తుతం తయారైన అర్హుల జాబితా 4,871 మందితో ఆయా గ్రామాల్లోనే కాకుండా.. మార్కాపురంలోని సబ్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ముంపు గ్రామాల్లోని నిర్వాసితులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

కొత్త ఏడాదిలో పెద్ద ఎజెండా

- వెలుగొండ ప్రాజెక్టు
  ప్రారంభమే ప్రధానం
- మరో 9 నెలలే గడువు..
- పునరావాసం..ప్యాకేజీలే సవాళ్లు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఈ ఏడాది జిల్లాలో వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభమే అందరికీ ప్రధాన ఎజెండా కానుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా ఇరిగేషన్ శాఖకు ఇదొక పెద్ద సవాలు. మరో తొమ్మిది నెలల్లో దీన్ని ప్రారంభించాల్సి ఉంది. సిఎం జగన్ ఈ గడువు పెట్టారు. వచ్చే ఏడాది సెప్టెంబరులో వెలుగొండను ప్రారంభించాకే ఎన్నికలకు పోతామని చీమకుర్తి సభలో ప్రకటించారు. 2022 క్యాలెండర్ మారిపోయింది. 2023 రానే వచ్చింది. ఈ ఏడాది సెప్టెంబరులో వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభించాల్సి ఉంది. రైతుల కల మరో 9 నెలల్లోనే సాకారం కానుంది. ఎంతో కాలం కూడా లేదు. అయితే దీన్ని ప్రారంభించేందుకు అన్ని అవకాశాలూ ఉన్నాయి.

ఇప్పటికే మొదటి సొరంగం పనులు పూర్తయ్యాయి. రెండో సొరంగం పనులు కొనసాగుతున్నాయి. దీన్ని అప్పటిలోగా పూర్తి చేసినా, చేయకపోయినా మొదటి సొరంగం నుంచి రిజర్వాయర్‌కు నీళ్లు ఇవ్వడానికి వీలుంటుంది. శ్రీశైలంలో నీరుంటే చాలు.. రిజర్వాయర్‌లో నిండుగా నీరుండాలి. గేట్ల వరకూ నీరు ఉంటే అప్పుడు సొరంగానికి నీరు అందుతుంది. అప్పటికి వర్షాలు కురుస్తాయి. రిజర్వాయర్ గడిచిన నాలుగేళ్లలో ఆ సమయానికి నిండుతూనే ఉంది. నీటిని దిగువకు కూడా వదులుతున్నారు. ఇక ఆ విషయం పక్కనబెడితే దీన్ని ప్రారంభించడానికి ముందుగా చేయాల్సిన కర్తవ్యాలు అనేకం ఉన్నాయి. చిన్నచిన్న నిర్మాణ పనులు ఏదోరకంగా అప్పటికి పూర్తిచేస్తారు. ప్రధానమైన సమస్య ప్యాకేజీలకు నిధులు.. పునరావాసం కల్పించాలి. అక్కడున్న 11 గ్రామాలను ఖాళీ చేయించాలి. సుమారు ఏడు వేల మంది నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి. వారికి ప్యాకేజీలు ఇవ్వాలి. ఇందుకోసం రూ.1400 కోట్ల వరకూ నిధులు కావాలి. వీటి కోసం చాలాకాలంగా ఎదురుచూస్తున్నారు. ప్యాకేజీలు ఇస్తే అక్కడ నుంచి ఖాళీ చేయడానికి వీలుంటుంది. వన్‌టైం సెటిల్‌మెంటు కింద రూ.12.50 లక్షలు ఖరారు చేశారు. ఇల్లు కావాలంటే రూ.10 లక్షలతో పాటు ఇంటి స్థలం, కట్టుకునేందుకు ఇల్లు కేటాయిస్తారు. ఏదేమైనా ప్యాకేజీల చెల్లింపులు జాప్యం అయ్యే కొద్దీ పిల్లలు పెద్దవుతున్నారు. నిర్వాసితుల సంఖ్య పెరుగుతోంది. వీరు కూడా ప్యాకేజీలు ఆశిస్తున్నారు. అయితే నిధుల కేటాయింపులు లేవు. ప్యాకేజీలకు ఎన్ని రూ.కోట్లు కావాలనేది అధికారులు నివేదికలు పంపారు. మంత్రి ఆదిమూలపు సురేష్ దీనిని ప్రత్యేకంగా చూస్తున్నా నిధుల కేటాయింపుల్లో జాప్యం జరుగుతోంది. 2022-23 బడ్జెట్‌లో రూ.856.15 కోట్లు కేటాయించారు. ఇప్పటివరకూ రూ.105 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు. అంటే నిధులు బడ్జెట్‌లో చూపినవి కూడా ఇవ్వలేదు. మరో మూడు నెలల్లో ఈ ఆర్థిక సంవత్సరం ▶ 2లో

మిర్చి రైతును

మూడేళ్లుగా వదలని నష్టాలు

- తామర పురుగు, బొబ్బర
  తెగులుతో అల్లాడుతున్న రైతులు
- లక్షలాది రూపాయల
  పెట్టుబడులు తిరిగిరాని వైనం
- మిర్చి పొలాలను పరిశీలించిన
  రైతుసంఘం నాయకులు


మిర్చి పంటను పరిశీలిస్తున్న రైతుసంఘం నేతలు

ప్రజాశక్తి-పంగులూరు

సరైన వర్షాలు లేక ఒక సంవత్సరం, బొబ్బర తెగులుతో మరో సంవత్సరం, తామర పురుగుతో ఇంకో సంవత్సరం.. ఇలా ప్రతి సంవత్సరం మిర్చి రైతులు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి, చివరకు పెట్టిన పెట్టుబడులు రాక తీవ్ర నష్టాల పాలవుతున్నారు. ఏడాదికేడాదీ రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారు. ప్రతి ఏటా ఏదో ఒక ఆశతో రైతు వ్యవసాయం చేస్తున్నాడు. అప్పుల పాలవుతూనే ఉన్నాడు. చివరకు ఆ అప్పులు ఆత్మహత్యల వరకు దారితీస్తున్నాయి. గత సంవత్సరం కూడా మిర్చి రైతులు ఈ ప్రాంతంలో అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినా ప్రభుత్వం మాత్రం ఎలాంటి సాయం చేయకుండా రిక్తహస్తాలు చూపించింది. ఈ సంవత్సరం కూడా మిర్చి సాగు చేసిన రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. అధికవర్షాలతో ఖరీఫ్‌లో వేసిన మినుము నష్టపోగా, ఆ పొలాలను దున్ని, కొంతమంది మిర్చి సాగు చేశారు. అయినా మిర్చికి ఇప్పుడు తామరపురుగు, బొబ్బర సోకటంతో ఏమీ చేయలేని పరిస్థితుల్లో రైతాంగం ఉన్నారు. ప్రభుత్వం కూడా నీటిపారుదల, వర్షాధారం అనేటువంటి సాకులు చూపి బీమా పథకానికి ▶ 2లో

మిర్చి రైతులందరికీ బీమా కల్పించాలి

రైతుసంఘం డిమాండ్

మిర్చి సాగు చేసిన రైతులందరికీ బీమా సౌకర్యం వర్తింపజేయాలని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాయిని వినోద్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం బూదవాడ గ్రామంలోని మిర్చి సాగుచేసిన పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ తామర పురుగు, బొబ్బరి తెగులు కారణంగా ఈ సంవత్సరం కూడా మిర్చి పైర్లు మొత్తం పూర్తిగా దెబ్బతినిపోయాయని అన్నారు. బాపట్ల జిల్లాలో 40 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారని, అందులో ఈపాటికి కొంత మిర్చి పైరును తొలగించి మొక్కజొన్న లాంటి పైర్లు సాగు చేశారని అన్నారు. మిర్చి సాగుచేసిన రైతులందరికీ బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం కార్యకర్తలు గుడిపాటి మల్లారెడ్డి, నారాయణరెడ్డి, హరిబాబు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

పిడిఎఫ్ ఎమ్మెల్సీ

అభ్యర్థులను గెలిపించండి

ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-పిసిపల్లి

ఉద్యమాలలో అనుభవం ఉన్న పిడిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని శాసనమండలి మాజీ ప్రొటెం స్పీకర్ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. సోమవారం ఆయన మండలంలోని అనేక పాఠశాలలు, ప్రభుత్వ సంస్థలను సందర్శించి.. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను బలపరచాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషనైలేజషన్ పేరుతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు బదిలీలు చేపట్టి ఉపాధ్యాయ పోస్టులను ఎత్తివేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. భవిష్యత్తులో ప్రాథమికోన్నత పాఠశాలలు కనుమరుగవుతాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రాథమిక పాఠశాలను హైస్కూళ్లలో విలీనం చేయడం వల్ల చిన్నారులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. ప్రపంచ బ్యాంకు ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం తూచ తప్పకుండా పాటిస్తోందన్నారు. ఉపాధ్యాయులు చిన్నచిన్న కోర్కెలు అడిగినప్పటికీ ప్రతిపక్ష పార్టీలాగా చూస్తూ అణచివేసేందుకు అరెస్టులు చేస్తోందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా దొంగ ఓట్లను చేర్పించేందుకు అధికార పార్టీ తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. శాసనమండలిలో ఉద్యోగ, ప్రభుత్వ, ప్రయివేటు రంగం, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మిక పక్షాన గళం వినిపించేంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలేనన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కుల కోసం పిడిఎఫ్ ఎమ్మెల్సీలను గెలిపించాలని కోరారు. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన పర్యటించారు. ఆయన వెంట జెవివి సీనియర్ నాయకులు వి.మాలకొండారెడ్డి, కెవి.రమణారెడ్డి, యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎ.పోతులూరయ్య, పిసిపల్లి నాయకులు ఎస్.ఏసుబాబు, ఆర్.వేణుగోపాల్ పాల్గొన్నారు.

మిర్చి రైతును మూడేళ్లుగా వదలని నష్టాలు

(మొదటిపేజీ తరువాయి)

రైతులను దూరం చేస్తోంది. పంటలు సక్రమం గా పండక, ప్రభుత్వ సాయం లేక రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. తమను ఆదుకునే నాథుడు ఎవరూ లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులలో రైతుసంఘం నాయకులు మండలంలోని బూదవాడ గ్రామం లో గల మిర్చి పొలాలను సోమవారం పరిశీలిం చారు. తామర పురుగు, బొబ్బర తెగులు విపరీతంగా సోకి మిర్చి పొలాలు మొత్తం పూర్తిగా నష్టపోయాయి. తెగుళ్ల కారణంగా పైరు ఎదగకుండా పూత, పిందె రాలిపోతూ ఆకులు ముడతపడి ఎదుగుదల లేకుండా పొలాలు ఉన్నాయి. కొంతమంది రైతులు ఈ పాటికే నిరాశతో మిర్చి పైర్లు పీకి మొక్కజొన్న సాగు చేసుకుంటుండగా కొంతమంది ఇంకా మిర్చిపై ఆశతో వేలాది రూపాయలు ఖర్చుపెట్టి పురుగు మందులు కొడుతున్నారు. అయినా ఫలితం కనపడలేదని కొంతమంది రైతులు చెబుతున్నారు. ఏది ఏమైనా వరుసగా మూడో సంవత్సరం కూడా మిర్చి రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఎకరాకు లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టి రూపాయి కూడా తిరిగిరాని పరిస్థితుల్లో ఉన్న పొలాలను చూసి ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోకుంటే సాగు కష్టమే..

గోగులమూడి ఆదెయ్య, మిర్చి రైతు, బూదవాడ

నేను చాలా సంవత్సరాల నుంచి మిర్చి పైరు సాగు చేస్తున్నాను. ప్రతి ఏటా ఏదో ఒక రూపంలో నష్టం వస్తోంది. ఈ సంవత్సరం కూడా నాలుగు ఎకరాల మిర్చి పొలం సాగు చేశా.. ఎకరాకు 27 వేల రూపాయలు కౌలు ముందుగా చెల్లించా.. ఎకరాకు లక్ష రూపాయల చొప్పున పెట్టుబడి పెట్టా.. రెండున్నర ఎకరాల్లో మిర్చి పైరు అధిక వర్షాల వల్ల ఉరకెత్తింది. మరో ఎకరన్నరకు బొబ్బర తెగులు, తామర పురుగు సోకింది. ఈ పరిస్థితుల్లో పెట్టుబడులు కూడా వచ్చే విధంగా కనబడటం లేదు. కౌలురైతులు వ్యవసాయం చేయలేని పరిస్థితి ఎదురైంది.

మూడేళ్ల నుంచి నష్టమే..

వజ్రాల అనురాధ, మహిళా మిర్చి రైతు, బూదవాడ

మేము మూడేళ్ల నుంచి మిర్చి పైర్లు వేసి నష్టపోతూనే ఉన్నాం. ఈ సంవత్సరం కూడా ఆరు ఎకరాలు ఎకరాకు 30 వేల రూపాయలు చొప్పున కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేశాం. ఈ పొలంలో మొదట మినుము సాగు చేయగా అక్టోబర్‌లో కురిసిన అధిక వర్షాలకు మినుము పైరు పూర్తిగా పోయింది. అప్పుడు నష్టపోయాం. ఆ పైరును తొలగించి మిర్చి సాగు చేశాం. ఇప్పుడు బొబ్బర తెగులు, తామర పురుగు సోకి కోలుకోలేని దెబ్బతీసింది.

మిర్చి పంట తొలగించా..

గాదే సుబ్బారెడ్డి, మిర్చి రైతు, బూదవాడ

ఈ సంవత్సరం నేను ఐదు ఎకరాలు మిర్చి సాగు చేశాను. తెగుళ్ళ సోకటం వల్ల ఈ పాటికి ఎకరా మిర్చి దున్ని మొక్కజొన్న సాగు చేశా.. మిగిలిన నాలుగు ఎకరాలు మిర్చి కూడా బొబ్బర తెగులు, తామర పురుగు కారణంగా ఎండిపోయే దశకు వచ్చింది. ఇప్పుడు మిర్చి తొలగించిన ఏ పంట వేసుకోవాలో అర్థం కాక సతమతమవుతున్నా.

భీమ్‌కోరేగావో విజయోత్సవ వేడుక

ప్రజాశక్తి -శింగరాయకొండ

భీమాకొరెగావో చారిత్రక యుద్ధ విజయాన్ని పురస్కరించుకుని స్థానిక జైభీమ్ పీపుల్స్ జెఎసి కార్యాలయంలో అంబేద్కర్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో భీమా కొరెగావో విజయోత్సవ సమావేశం ఆదివారం రాత్రి నిర్వహించడం జరిగింది. తొలుత కొరేగావో యుద్ధంలో వీరమరణం పొందిన 22 మంది వీరులను స్మరిస్తూ మౌనం పాటించారు. అనంతరం జైభీమ్ పీపుల్స్ జెఎసి జాతీయ అధ్యక్షుడు అంబటి కొండలరావు మాట్లాడుతూ భీమ్ కొరేగావో విజయం భారతదేశ చరిత్రలో దళితుల శౌర్య పరాక్రమానికి,ఆత్మగౌరవానికి నిదర్శనమని తెలిపారు. అదే స్ఫూర్తితో నేడు దళితులు మనువాదాన్ని అంతమొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ పీపుల్ జెఎసి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ అధ్యక్షుడు అల్లు వెంకటేశ్వర్లు, పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు డి.నాగేశ్వరరావు, రెవెన్యూ ఎంప్లాయిస్ నాయకుడు రమణయ్య, ఉపాధ్యాయుడు చిరితోటి నరేంద్ర కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.



విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

స్థలం కేటాయించాలని తహశీల్దారుకు వినతి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

స్మశాన వాటికకు స్థలం కేటాయిం చాలని కోరుతూ లేళ్లపల్లి ఎస్‌పి కాలనీ వాసులు తహశీల్దారు కిరణ్‌కు స్పందన కార్యక్రమంలో సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు మాట్లా డుతూ అనేక సంవత్సరాలుగా తమకు శ్మాశాన వాటిక లేక అల్లాడిపోతున్నమని తెలిపారు. సొంత పొలాలు వున్నవారు తమ వారి బంధువుల మతదేహాలు వాటిలో పుడ్చుకుంటున్నమని తెలిపారు. పొలం లేనివారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లేపోగు చిన్నబాబు, దార్ల లూకయ్యా, కమలబాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దారు గ్రామస్తుల వినతి

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎంపిపి

ప్రజాశక్తి- సంతనూతలపాడు రూరల్

పేదల సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు ఎంపిపి వి.విజయ, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ తెలిపారు. మండల పరిధిలోని ఎండ్లూరు గ్రామంలో నూతన లబ్ధిదారులకు సోమవారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపిడిఒ ప్రసాద్, గ్రామ సర్పంచి ఎస్.పుల్లయ్య ఉపసర్పంచి మారుతీదేవి, ఎంపిటిసి వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి దారా వెంకట్రావు, విఆర్‌ఒ మౌలాలి, నాయకులు సుధాకర్ రావు, తిరుమల, చిన్న అంజయ్య , లక్ష్మయ్య పాల్గొన్నారు. **మద్దిపాడు :** పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి తెలిపారు. మద్దిపాడు సచివాయంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వై. శ్రీనివాసరావు, ఎంపిటిసి కోటిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ అప్పారావు, నాయకుడు ఎం.సంజీవరావు పాల్గొన్నారు. **కనిగిరి :** సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని జడ్‌పిటిసి మడతల కస్తూరిరెడ్డి, ఎంపిపి దంతులూరి ప్రకాశం,ఏరువారిపల్లి సర్పంచి దమ్ము వెంకటయ్య తెలిపారు. మండల పరిధిలోని ఏరువారిపల్లి గ్రామంలో 18 మంది డప్పు కళాకారులకు నూతనంగా మంజూరైన పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఏడాదిలో పెద్ద ఎజెండా..

(మొదటిపేజీ తరువాయి)

కూడా పూర్తికానుంది. కేటాయించిన నిధులు పూర్తిగా ఇచ్చినా నిర్వాసితులకు చెల్లింపులకు వినియోగించే అవకాశం ఉండేది. మళ్లీ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మొదలయ్యే ఆర్థిక సంవత్సరానికి కొత్తగా కేటాయింపులు చూడాలి. ఏదేమైనా నిధులదే పెద్ద సమస్యగా మారింది. నిర్వాసితులందరికీ కాలనీల్లో ఇళు ,, కనీససౌకర్యాలు కల్పించాలి. అక్కడకు తరలించాల్సి ఉంది. ఇప్పటికే గ్రామాల్లో ఇళ్లన్నీ దెబ్బతిన్నాయి. కొత్తగా నిర్మాణాలు ఏళ్ల క్రితమే నిలిపేశారు. ఇళ్లను బాగు చేసుకోవడానికి కూడా వెనుకాడుతున్నారు. ఎందుకంటే ఈ ఏడాది ఖాళీ చేయాల్సిందే. నిర్వాసితులందరూ ప్యాకేజీలు ఇస్తే అక్కడ నుంచి వెళ్లిపోవడానికి సిద్ధంగానే ఉన్నారు. ఇదొక పెద్ద సవాలు. మరో రూ.1500 కోట్లు ఈ ఏడాది సెప్టెంబరులోగా కేటాయించి నిర్వాసితులకు ఇవ్వాలి. దీనిపై మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రత్యేక దృష్టిసారిస్తేనే ముందుకు సాగుతుంది. మూడు జిల్లాల్లో 15.25 లక్షల మందికి తాగునీరు, 4,47,300 ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు ఇప్పుడు తుదిదశకు వచ్చింది. 1996లో దీనికి అప్పటి సిఎంగా ఉన్న చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2004 సిఎంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక దీని పనులు చేపట్టారు. అప్పటి నుంచి ఆటంకాలను ఎదుర్కొంటూ.. ఆగుతూసాగుతూ పనులు నడుస్తూనే ఉన్నాయి. అప్పట్లో రూ.956 కోట్లతో అంచనా వేయగా నేడు రూ.8052.10 కోట్లకు చేరింది. ఇప్పటివరకూ రూ.5,946 కోట్లు ఖర్చుచేశారు. అంటే మరో రూ.రెండు వేల కోట్లకుపైగా ఇంకా కేటాయించాల్సి ఉంది. ఏదేమైనా సిఎం జగన్‌కు ఈ ప్రాజెక్టు ఎన్నికల ఎజెండానే కానుంది.

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 59/2017
ఇన్
ఓ.ఎస్. 125/2015

శనిగ బాలిరెడ్డి .... డిహెచ్ఆర్
వర్సెస్
నారు వెంకటరెడ్డి ...... జె.డి.ఆర్

టు,
నారు వెంకటరెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి
హల్లెలూయ నగర్ దగ్గర, 1వ వార్డు, మార్కాపురం

పై నెంబరు ఇ.పిలో డిహెచ్ఆర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు మీపై దాకలు చేసి సదరు ఇ.పి.లో మీ ఆస్తులను జప్తు కోరుతూ పిటీషన్ దాఖలు చేయగా గౌరవ కోర్టు వారు ఆర్డర్ 21 రూల్ 54 ఆఫ్ సి.పి.సి. మీ నోటీసు నిమిత్తం తేదీ: 05-01-2023న వాయిదా వేసి ఉన్నారు. కావున పైన కనపరిచిన తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా హాజరై పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలియజేయని యెడల సదరు పిటీషన్ మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 05-01-2023   కోలగట్ల అచ్చిరెడ్డి
స్థలం: మార్కాపురం   న్యాయవాది, మార్కాపురం

In The Court of The Senior Civil Judge, Bapatla.

IP NO:24/22

Between :
Angalakuduru Veera raghavulu..Petitioner
V/S
Palla Katamraju and others
.... Respondents.

TO
1) Palla kaatam Raju, S/o Nagendram.
(2) Manthena Hari Lakshmi, w/o Naga Murali.
(3)ManthenaVijayalakshmi,w/o Radha Krishna.
(4) Sagi Siva RamaRaju,S/o Punna Rao(5)GokarajuKamalamma,w/o KrishnamRaju.
(6)UppalpatiVijayamma,w/oSivaramaiah.
(7) KunchalaRamiReddy,SoPandu Reddy
(8) Alluru Jayamma,w/o Krishnam Raju
(9)KeerthiSrinivasu,S/o Subba Rao.
(10) Godavarthi Subbaraj S/o Gopala Krishnam Raju
(11)ManthenaNarasimha Raju S/o RamaRaju.AllareR/o Manthenavari Palem(V)P.V.Palem Mandal,Bapatla (Dt).

పై నంబరు లో పిటీషనరు అంగలకుదురు వీర రాఘవులు S/o వెంకటేశ్వర్లు గారు రెస్పాండెంట్స్ పై వాది పిటిషన్ (I.P) దాఖలు చేసుకుని యున్నాడు. వాయిదా 19-01-2023 నకుఉంది. పిటీషనర్ యొక్క స్థితిగతుల గురించి రెస్పాండెంట్స్ గాని ఇతరులకు గాని తెలిసిన యెడల 19-01-2023 న ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల పై కోర్టులో హాజరై తెలియ జేయగలరు. లేనియెడల మీ పరోక్షమున శ్రీకోర్టువారు తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ: 19-01-2023

ఇట్లు.
కుర్రా రవి
అడ్వకేట్, బాపట్ల.

ఎపిఎంగా శ్రీనివాసరావు



టంగుటూరు : టంగుటూరు ఎపిఎంగా గంటా శ్రీనివాసరావు సోమ వారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఒంగోలు జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు బదిలీపై టంగుటూరు ఎపిఎంగా బాధ్యతలు స్వీకరించారు.

పబ్లిక్ నోటీసు
బాపట్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS NO:91/2022.
IA NO:151/2022.

Between
అన్నవరపు ప్రసాదరావు ....plaintiff/పిటిషనర్
V/S
మోదుకూరి కృష్ణ(ఎలియాస్ మోటుకూరి)
S/o సీతయ్య, వయస్సు 60, R/o
భవనంవారిపాలెం ....defendant/రెస్పాండెంట్.

OS NO:91/2022 ఈ నెంబరు సివిల్ దావాలో శ్రీ బాపట్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు పెండింగ్ లో ఉన్నది . ఈ దావాలో వాది అయిన అన్నవరపు ప్రసాద్‌రావు ఇంజక్షన్ ఉత్తర్వుల కొరకు **I.A .NO: 151/2022** గా వేసి ఉన్నారు. కావున ఈ క్రింది షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరిపిన అతనిపై బైండోవర్ కావని యావన్మంది ప్రజానీకానికి తెలియ జేయడమైనది.

షెడ్యూలు :

బాపట్ల జిల్లా మంతెనవారిపాలెం సబ్ డివిజన్ ఇలాఖా, భవనంవారిపాలెం పంచాయతీ ఏరియాలో చేరిన OS.No:593 లోని బార్బర్ షాపు A.C: 0.01 సెంటు కి హద్దులు
తూర్పు : గవర్నమెంట్ రోడ్డు హద్దు.
దక్షిణం : N.H .216 Road హద్దు.
పడమర : గవర్నమెంటు అసైన్డ్ భూమి.
ఉత్తరం : మోదుకూరి కృష్ణ భూమి హద్దు.

ఇట్లు
G.నవీన్ కుమార్,
అడ్వకేట్.

ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
(1st Addl Junior Civil Judge, Ongole)

E.P.92/2021
in
OS : 705/18

అన్ను నరసింహారావు ...DHR/Plaintiff
Vs
కాకుమాని వెంకటేశ్వర్లు ...JDR/Defendant

వేలం ప్రకటన

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిని తేది 20-01-2023న పై కోర్టు నందు వేలం వేయబడును. కావున వేలం లో పాల్గొనదలచిన వారు తేది 20-01-2023 న ఉదయం గం॥ 10.30ని.లకు పై కోర్టు నందు హాజరై పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

Prakasam Dist registration - Ongole sub - registration, Ongole mandal -Yarajarla village - S.No.341/1- Assess ment No.36- In an extent of approximately 220 Sq Yards of site including RCC building with two floors in an extent of approximately 20 gadies under D.No.1-36 bounded by .
East : Church land of Bollineni Venkayamma.
South : Joint Bazar
West : R&B Road
North : Kakumani Subbaiah

With in the said boundaries all permanent structures including doors, windows current meter and all current fittings to the said building and with all easementary rights.

D.H.R. Value Rs.3,00,000/-
Ameena Value Rs.15,00,000/-
Market Value Rs.35,47,200/-
Auction Date:20-01-2023
Hearing Date:30-01-2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పెండ్యాల శివహరి B.A.L,B.L
అడ్వకేట్, ఒంగోలు
Ph: 98498 62259

గడువులోపు అర్జీలు పరిష్కరించాలి

అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమాలలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలను త్వరగా, సహేతుకంగా క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని పునరుద్ఘాటించారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని, క్షేత్రస్థాయి సిబ్బంది అర్జీలను పరిష్కరిస్తున్న తీరును ఆయా శాఖల ఉన్నతాధికారులు సమీక్షించాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు విశేష స్పందన

ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్‌లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, పాల్గొన్న అర్జీదారులు

- త్రిపురాంతకం మండలం వెల్లంపల్లి గ్రామం నుంచి కె చిన్నపురెడ్డి ఫోన్ చేసి తన భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలేదని ఫిర్యాదు చేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని త్రిపురాంతకం మండల తహశీల్దారును కలెక్టర్ ఆదేశించారు.
- కొమరోలు మండలం పామూరు పల్లి గ్రామం నుంచి పి సుదర్శన్ రెడ్డి ఫోన్ చేసి తన భూమిని ఆక్రమించారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విచారణ చేసి లబ్ధిదారుడికి న్యాయం చేయాలని కొమరోలు మండల తహశీల్దారును కలెక్టర్ ఆదేశించారు.
- కనిగిరి మండలం ఏలూరువారి పల్లి గ్రామం నుంచి కె చెంచమ్మ ఫోన్ చేసి తనకు అర్హతఉన్నా వృద్ధాప్య పింఛను రావడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని డిఆర్‌డిఏపిడిని కలెక్టర్ ఆదేశించారు.
- త్రిపురాంతకం మండలం రామసముద్రం గ్రామం నుంచి టి నాసరరెడ్డి ఫోన్ చేసి తన భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాలని త్రిపురాంతకం మండల తహశీల్దారును ఆదేశించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం అభిషిక్త్ కిషోర్, డిఆర్ఒ బి చినఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గ్లోరియా, ఉమాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి-అద్దంకి



మృతి చెందిన అఖిల్

విద్యుత్ ఘాతానికి యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం తిమ్మాయపాలెం-పార్వతీపురం రోడ్డులోని ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన జరిగింది. అందిన వివరాలు ప్రకారం పట్టణంలోని బత్తులవారి పాలేనికి చెందిన బత్తుల అఖిల్(19) కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేసేందుకు ఇటుక బట్టీలకు సంబంధించిన వరిపొట్టు లారీ నుంచి పొట్టును దించే క్రమంలో ఆ ప్రాంతంలోని 11 కెవి విద్యుత్ వైర్ ప్రమాదవశాత్తు తగలడంతో అక్కడికక్కడే యువకుడు మృతి చెందాడు. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య సందర్శించి నివాళులర్పించారు.

వృద్ధురాలు హత్య

దొంగతనానికి వెళ్లిన దుండగుల దుర్మార్గం

ప్రజాశక్తి-భట్టిప్రోలు(కొల్లూరు)



మృతురాలు లక్ష్మీ విలాసం

దొంగతనానికి వెళ్లిన దుండగులు ఇంటి తాళం పగులకొడుతుండగా చూసి కేకలేస్తున్న వృద్ధురాలిని బండతో కొట్టి హత్య చేసిన వైనం వెలుగు చూసింది. కొల్లూరు మండలం చినపులివర్రు గ్రామానికి చెందిన గుడిపల్లి లక్ష్మీ విలాసం(70) తన కుమార్తె విజయ ఇంటి వద్ద పక్షవాతంతో బాధపడుతూ మంచంలోనే ఉంటోంది. ఈ నేపథ్యంలో మృతురాలు కుమార్తె విజయ నూతన సంవత్సరం నాడు ఆదివారం చర్చికి వెళ్లిన సమయంలో గ్రామానికి చెందిన మాతంగి రత్నకుమార్, మాతంగి కైలాష్, సముద్రాల రాజేష్‌లు విజయ ఇంటి తాళాలు పగులగొట్టి ఇంటిలో ఉన్న వృద్ధురాలి పింఛన్ సొమ్మును అపహరించారు. ఈ సమయంలో మంచంలో ఉన్న వృద్ధురాలు పెద్దగా కేకలు వేయడంతో దుండగులు పక్కనున్న పచ్చడి బండతో వృద్ధురాలి తలపై మోదటంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. కుమార్తె విజయ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేమూరు సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

ప్రమాదభరితంగా రహదారి

ప్రజాశక్తి-చెరుకుపల్లి



ప్రమాద భరితంగా మారిన డ్రైనేజీ తూములు వేసిన రోడ్డు

మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన కనగాల గ్రామ మెయిన్ సెంటర్లో వేసిన తూములు ప్రమాదభరితంగా మారాయి. ఇటీవల కాలంలో డ్రైనేజీ నీరు పారుదల లేక తూములు వేయగా, అవి పాడవడంతో మరల రెండోసారి రోడ్డు పగలగొట్టి తూములు వేశారు. అయితే సరియైన రీతిలో వేయకుండా, నామమాత్రంగా వేయడంతో తూములు వేసిన ప్రాంతంలో రోడ్డు కుంగి ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. తూములు వేసే సమయంలో, తూముల కింద, పైన సరియైన రీతిలో కాంక్రీట్ వేసి నిర్మాణం చేయకుండా తూతూ మంత్రంగా చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా జాతీయ రహదారి కావడంతో పెద్ద వాహనాలు వచ్చిన సమయంలో తూములు పగిలిపోతాయేమోనని స్థానికులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.



ప్రమాదంలో దెబ్బతిన్న కారు (ఇన్‌సెట్‌లో) గాయపడిన వారికి చికిత్స చేస్తున్న దృశ్యం

కారు టైరు పంచరై ప్రమాదం..

కుటుంబ సభ్యులకు గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియాలో సోమవారం నాడు కారు టైరు పంచరై కారు అదుపుతప్పి హైవే ఫెన్సింగును ఢీకొని కుటుంబ సభ్యులకు గాయాలైన సంఘటన జరిగింది. కాకినాడ నుంచి చెన్నై వెళ్తుండగా కారు ముందు టైరు ఆకస్మాత్తుగా పంచర్ కావడంతో జాతీయ రహదారిపై వెళ్తున్న కారు అదుపు కాకపోవడంతో పక్కనే ఉన్న జాతీయ రహదారి ఫెన్సింగ్‌ను ఢీకొట్టింది. కారులో ఉన్న కాకినాడకు చెందిన శ్రీకాంత్ అతను భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కారు ఫెన్సింగ్‌ను ఢీకొట్టడంతో కారు ముందు భాగం దెబ్బతిని కారులో ఉన్న శ్రీకాంత్‌కు, ఆయన భార్య, పిల్లలకు గాయాలయ్యాయి. హైవే పోలీసులు వెంటనే రంగంలోకి దిగి, హైవే అంబులెన్స్‌ను పిలిపించి అక్కడ కారులో గాయాలైన కుటుంబ సభ్యులను చికిత్స చేయించడం జరిగింది. కారులో ఇద్దరు చిన్నపిల్లలు కూడా వారికి చిన్న చిన్న గాయాలయ్యాయి. ఎస్సై ఫిరోజా ఫాతిమా ఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులందరికీ పథకాలు: కౌన్సిలర్ సూరగాని లక్ష్మి

ప్రజాశక్తి-చీరాల



పింఛన్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ సూరగాని లక్ష్మి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా పింఛన్‌దారులకు రూ.2,750 అందజేయడం హర్షణీయమని 5వ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి అన్నారు. సోమవారం వార్డు సచివాలయంలో నూతన పెన్షన్ లబ్ధిదారులకు ఆమె పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతాయని అన్నారు. వాలంటీర్లు అందరూ ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని, వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, తద్వారా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల పంపిణీ, సిబ్బంది పనితీరుపై పలు సూచనలు చేశారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-చీరాల



దగ్ధం అయిన ఇల్లు

షార్ట్ సర్క్యూట్ కారణంగా మండలంలోని జాండ్రపేటలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. జాండ్రపేటకు చెందిన పి వెంకటేశ్వర్లుకు చెందిన రేకుల ఇంట్లో ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్తో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇంట్లోని విలువైన వస్తువులు అగ్నికి ఆహుతైనట్లు బాధితులు తెలిపారు. సమాచారం అందుకున్న సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ జివి చౌదరి

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు ఇందిరా కాలనీకి చెందిన యువకుడు షేక్ సలీం(23) ఉరేవేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పర్చూరులో చోటుచేసుకుంది. ఎస్ఐ జివి చౌదరి తెలిపిన వివరాల ప్రకారం నూతన సంవత్సరం రోజున మద్యం సేవించి ఇంటికి వచ్చిన సలీంను తండ్రి మందలించాడు. దీంతో సలీం ఆదివారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. తెల్లవారేసరికి ప్రభుత్వాసుపత్రి వద్ద కరెంటు స్తంభానికి ఉరేసుకొని వేలాడుతూ కనిపించాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో కాలనీలో విషాదఛాయలు అలముకున్నాయి. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని చీరాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బాధిత యువకులకు పరామర్శ

ప్రజాశక్తి-నిజాంపట్నం



యువకులను పరామర్శిస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

మండలంలోని అడవులదీవి పంచాయతీ పల్లెపాలెం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ సత్యనారాయణకు ముగ్గురు కుమారులు కాగా ఆ ముగ్గురూ గత 14 సంవత్సరాలుగా అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చరణ్ కుమార్, కిరణ్ కుమార్, నితిన్ కుమార్ ఆరోగ్య పరిస్థితి రోజురోజుకూ విషమిస్తుండడంతో విషయాన్ని తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు సోమవారం పల్లెపాలెంలోని సత్యనారాయణ నివాసానికి వచ్చి ఆ ముగ్గురు కుమారులను పరామర్శించి ఆరోగ్య విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆ ముగ్గురు యువకుల సంఘటన తనను ఎంతగానో కలచి వేసిందని పేర్కొన్నారు. ఆ కుటుంబానికి బీసీ సంక్షేమ సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

బుడ్డపల్లెలో కొండచిలువ

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని బుడ్డపల్లెలో కొండచిలువ సోమవారం ప్రత్యక్షం అయ్యింది. 10 రోజుల వ్యవధిలో మరోసారి కొండ శిలువ ప్రత్యక్షమైంది. సోమవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కొండచిలువ గ్రామస్తుల కంటపడింది. భయభ్రాంతులకు గురైన గ్రామస్తులు స్నేక్ క్యాచర్ నిరంజన్‌కు సమాచారం ఇచ్చారు. స్నేక్ క్యాచర్ సంఘటనా స్థలానికి చేరుకొని కొండచిలువను చాకచక్యంగా పట్టుకొని అడవిలో వదిలివేశారు.

వసతుల లేమి

- అరకొర సౌకర్యాలతోనే జిల్లా కార్యాలయాలు
- నూతన సంవత్సరంలోనూ కానరాని మౌలిక సదుపాయాల భరోసా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నూతనంగా బాపట్ల కేంద్రంగా జిల్లా అయితే ఏర్పాటు చేశారు. కాని దీని వలన ప్రజలకు ఏమి మేలు జరిగింది అంటే సమాధానం లభించని పరిస్థితి నెలకొంది. జిల్లా ఏర్పడి 9 నెలలు అయింది. కార్యాలయాలు కాని జిల్లా పరిపాలన ప్రజలకు చేరువ అయిన దాఖలాలు లేవు. జిల్లాని ఏప్రిల్‌లో ఏర్పాటు చేశారు. అందుబాటులో ఉన్న మానవ వనరుల కేంద్ర భవనాల్లో జిల్లా కార్యాలయాలు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టరు, ఎస్‌పి కార్యాలయాల వరకు అక్కడ ఉన్న భవనాల్లో ఏర్పాటు చేశారు. కలెక్టరు క్యాంపు కార్యాలయాన్ని చీరాలలో ఉన్న ఐటిసి కంపెనీ ఆవరణలో ఉన్న భవనంలో ఏర్పాటు చేశారు. ఎస్‌పి క్యాంపు కార్యాలయాన్ని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఉన్న భవనంలో ఇటీవల ప్రారంభించారు. బాపట్ల ఆర్‌డివో కార్యాలయం, జిల్లా పౌరసరఫరాల శాఖ, జిల్లా పంచాయతీ కార్యాలయం, సర్వే శాఖ, జిల్లా ప్రణాళిక శాఖ కార్యాలయాల అధిపతులు ప్రధాన భవనంలో ఉన్నంతలో సర్దుకున్నారు. అయితే పాత మానవ వనరుల సంస్థ క్వార్టర్లలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యాలయాల పరిస్థితి ఘోరంగా ఉంది. చుట్టూ చెట్లు, పుట్టలు ఉన్న క్వార్టర్లలో జిల్లా ట్రెజరీ, డిఆర్‌డిఎ, మత్స్యశాఖ, గృహ నిర్మాణ శాఖ, అగ్నిమాపక శాఖ, జిల్లా కార్మిక శాఖ తదితర కార్యాలయాలు ఏర్పాటు చేశారు. అవన్నీ చాలీచాలని గదుల్లో ఉన్నాయి. అసలు మండల కార్యాలయాలకు కూడా ఉపయోగించని గదుల్లో జిల్లా కార్యాలయాలు పెట్టారు.



జిల్లా కలెక్టర్ కార్యాలయం

వర్షం వస్తే గదులు కారుతాయి. చుట్టూ దట్టమైన పొదలు ఉండడంతో పాములు, తేళ్ల లాంటి విష జాతులు కార్యాలయాల్లోకి వస్తున్నాయి. దీంతో భయం భయంతో ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. కార్యాలయాల నిర్వహణకు ఎలాంటి నిధులు రావడం లేదని చెబుతున్నారు. మరమ్మతులు, పర్నిచర్‌లకు కూడా నిధులు లేకపోవడంతో తమ పాత కార్యాలయాల్లో ఉన్న సామగ్రి, మానవ వనరుల సంస్థకు చెందిన పర్నిచర్‌లను ఉపయోగిస్తూవచ్చారు. ఇటీవల సదరు సంస్థ కార్యాలయాన్ని తాడేపల్లిలో ఏర్పాటు చేయడంతో వారి పర్నిచర్‌ను పట్టుకెళ్లారు. కొంత సామగ్రిని అధికారులు ఉంచుకున్నారు. జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన భవనాల్లో 3వ అంతస్తులో ఏర్పాటు చేశారు. జిల్లా సహకార శాఖ, జిల్లా విద్యాశాఖ కార్యాలయాలు ఇక్కడే ఉన్నాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని ఏరియా వైద్యశాల ప్రాంగణంలో చాలీచాలని గదుల్లో నిర్వహిస్తున్నారు. కొన్ని శాఖలకు విశాలమైన స్థలాలు ఉన్నా భవనాలు నిర్మించే పరిస్థితి లేకపోవడంతో అధికారులందరు మండల స్థాయి కార్యాలయాల్లోనే విధులు నిర్వర్తిస్తున్నారు. బిసి, ఎస్‌టి, ఎస్‌సి కార్పొరేషన్ కార్యాలయాలు, సంక్షేమ శాఖ, మెప్మా, విభిన్న ప్రతిభావంతుల కార్యాలయాలు ఇక్కడకు వచ్చిన దాఖలాలు లేవు. ఇన్‌ఛార్జి అధికారుల ఒంగోలు నుంచే విధులు పర్యవేక్షిస్తున్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు నిరంతర సమీక్షలు, వీడియో కాన్ఫరెన్స్‌లతో హడావిడిగా ఉంటున్నారు. జిల్లాలోని ఏమండలం నుంచైనా ప్రజలెవరైనా జిల్లా అధికారితో పని ఉండి వస్తే వారు దొరికే పరిస్థితి లేదు. నూతన కలెక్టరేట్ పరిపాలనా భవనాల నిర్మాణం కోసం నేటికి స్థల సేకరణ జరగలేదు. పట్టణం నుంచి కర్లపాలెం రోడ్డులో ప్యాడిసన్ పేట వద్ద ఉన్న స్థలాలు లేదా చీరాల, బాపట్ల రోడ్డులో బధిరుల పాఠశాల వద్ద ఉన్న భూములను ఇందుకోసం సేకరించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ఏవీ కార్యరూపం దాల్చలేదు. జిల్లా కేంద్రంలో ఉన్న ఏరియా వైద్యశాలను పడకలు పెంచి వైద్యసేవలను మెరుగుపరచాల్సి ఉంది. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల, 500 పడకలతో బోధనాసుపత్రి, పారా మెడికల్, నర్సింగ్ కళాశాలలు వస్తాయని చెప్పారు. సిఎం జగన్ శంకుస్థాపన కూడా చేశారు. కానీ నేటికీ పనులు ప్రారంభం కాలేదు. జిల్లా కేంద్రంలో మౌళిక సదుపాయాల కల్పన అనేది ఎప్పటికి సాధ్యపడుతుందో ఎవరికీ అర్థం కానిదిగా ఉంది.



ప్రజల అర్జీలను స్వీకరిస్తున్న ఆర్‌డిఒ పార్థసారథి

'స్పందన'ను వినియోగించుకోవాలి: ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రేపల్లె: రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లోని ప్రజలు సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ జగన్నాథం పార్థసారథి అన్నారు. రేపల్లెలో ఆర్డీవో కార్యాలయంలో స్పందనతో ప్రజా సమస్యలను పరిష్కరించే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో 7అర్జీలు కొత్తగా వచ్చాయని, వీటిని పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు పంపినట్లు తెలిపారు. స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు తక్షణమే స్పందించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో పార్థసారథి అధికారులను ఆదేశించారు. రేపల్లె వేమూరు నియోజకవర్గ ప్రజలు స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కోరారు. ఈ స్పందనలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ విభాగాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, ప్రజల నుంచి ఫిర్యాదులు అందకుండా, వారి సమస్యలను పరిష్కరిస్తూ, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలండర్ ఆవిష్కరిస్తున్న ఎంపిపి లలితకుమారి

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి డివి లలితకుమారి, మండల ఉపాధ్యక్షులు కౌతారపు పిచ్చయ్యశాస్త్రి చేతుల మీదుగా ప్రజాశక్తి క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ప్రజా సమస్యలను నిరంతరం వెలికితీసి పోరాడే ప్రజాశక్తి దినపత్రికను ప్రతి ఒక్కరూ ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కృష్ణమోహన్

దళితవాడకు శ్మశాన స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు(కొల్లూరు)

కొల్లూరు మండలం తోకలవానిపాలెం గ్రామానికి ఎన్నో ఏళ్లుగా దళిత శ్మశాన వాటిక లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, శ్మశాన స్థలం కేటాయించాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ తోకల కృష్ణమోహన్ సోమవారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దళిత వాడలకు స్థలం కేటాయించాలని ఇటీవల జిఓ జారీ చేసిన దృష్ట్యా అవస్థలు పడుతున్న గ్రామానికి స్థలం కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. ఇప్పటికే స్థలం లేక చిన్న రేవులో మృతదేహాలను ఖననం చేస్తున్నామని, వరదల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని కోరారు.



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

జిల్లా స్థాయిలో కొణిదెన విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-బల్లికురవ

ఉమ్మడి ప్రకాశం జిల్లా బాల బాలికలకు జరిగిన అండర్ 14,17 వాలీబాల్ పోటీలలో మండలంలోని కొణిదెన గ్రామానికి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెబి వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31న సింగరాయకొండ మండలం మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి అండర్ 14,17 విభాగాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అండర్-14 బాలికల విభాగంలో ఎం హారిక, బాలురు విభాగంలో టి వెంకటేష్ ఎంపికయ్యారు. అండర్-17లో దిలీప్, అశోక్ ఎంపికయ్యారు. విద్యార్థులను, పిఇటి ఉదయభాస్కర్‌రెడ్డిని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా కమిటీ చైర్మన్ అభినందించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె ఏడుకొండలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోట ఝాన్సీరాణి సేవలు నిరుపమానం: ఐద్వా

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

సామాజిక, సాంస్కృతిక, చైతన్య కార్యక్రమాల నిర్వహణలో దివంగత కోట ఝాన్సీరాణి సేవలు నిరూపమానమని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి అన్నారు. సోమవారం బాపట్ల మండలం వెదుళ్లపల్లి గ్రామంలో జరిగిన జనవిజ్ఞాన వేదిక సమతా సభ్యురాలు, ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక నిర్వాహకురాలు కోట ఝాన్సీరాణి సంస్మరణ సభలో రమాదేవి మాట్లాడారు. కోట ఝాన్సీరాణి గత మూడు దశాబ్దాలుగా ఆమె భర్త కోట వెంకటేశ్వరరెడ్డితో కలిసి ఊరూరా తిరిగి సామాజిక సాంస్కృతిక, చైతన్య ప్రచార కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఆమె జీవితం నేటి మహిళా లోకానికి ఆదర్శం అన్నారు. సభకు బి తిరుమలరెడ్డి, కెవి ప్రసాద్ అధ్యక్షత వహించారు. తొలుత ఝాన్సీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. హైదరాబాద్, విజయవాడ, ఒంగోలు, కాకినాడ నిడదవోలు, గుంటూరు, రాజమండ్రి, నరసరావుపేట, తెనాలి, వరంగల్, చీరాల, బాపట్ల పరిసర ప్రాంతాల నుంచి ఝాన్సీరాణి అభిమానులు హాజరయ్యారు. పలువురు గాయకులు ఘంటసాల పాటలు ఆలపించారు. సభలో సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి గంగయ్య, రాష్ట్ర రైతు సంఘం నాయకులు డీ నరసింహారావు, విశ్రాంత డిఎస్పీ వినయ్ కుమార్, కేవీ ప్రసాద్, వై పైడయ్య, ఆర్జా గజేంద్ర, జే కృష్ణ కిషోర్, అందే మురళి, బిత్ర చైతన్య కుమార్, చింతకాయల చిట్టిబాబు, నూతలపాటి కోటేశ్వరరావు, జనవిజ్ఞాన వేదిక నాయకులు సయ్యద్ సుభాని, పి జయాశీలరావు, రమణమూర్తి యశోద, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డీ రమాదేవి

హాస్టళ్లను ప్రారంభించకుంటే పోరాటం: ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-నిజాంపట్నం

మండలంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలను వెంటనే ప్రారంభించాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల వద్ద సంతకాల సేకరించారు. నిజాంపట్నం మండల తహశీల్దారు ఎం శిరీషకు, మండల విద్యాశాఖ అధికారికి, ఎంపీడీవోకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ.. కరోనా కారణంగా గత రెండేళ్లగా హాస్టల్స్‌ని మూసివేశారని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ నేటి వరకు హాస్టళ్లను ప్రారంభించకుండా విద్యార్థులు లేరనే కారణంతో హాస్టల్స్ మూసివేస్తామని ప్రకటించడం సరైనది కాదని అన్నారు. ఎస్ఎఫ్ఐ నేతలు విద్యార్థుల వద్దకు వెళ్లి హాస్టల్‌లో చేరుతారా అని అడిగినప్పుడు చేరుతామని దాదాపు 200 మంది విద్యార్థులు సంతకాలు చేసినట్టు తెలిపారు. ఆ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందించామని అన్నారు. ప్రభుత్వం చెప్పేటువంటి ఐదు కిలోమీటర్ల లోపు విద్యార్థులకు హాస్టల్స్‌లో అడ్మిషన్స్ ఇవ్వబోము అనడం సరైనది కాదని, గ్రామాల్లో కరోనా తర్వాత ప్రజల జీవన పరిస్థితులు అధ్వానంగా మారాయని, ఫలితంగా అనేకమంది వలస వెళుతున్న క్రమంలో విద్యార్థులు చదువులకు ఆటంకం కలగకుండా హాస్టల్స్ ఆసరాగా ఉంటున్నాయని, గతంలో లేని నిబంధనలు ఈ ప్రభుత్వం వచ్చాక ఎందుకని ప్రశ్నించారు. విద్యార్థులను ప్రభుత్వ విద్యకు దూరం చేసి పట్టణాల్లో కార్పొరేట్ విద్య వైపు మళ్లించే ప్రయత్నం కాదా అని ప్రశ్నించారు. సంక్షేమ హాస్టల్ అంటే ప్రభుత్వం పెట్టే భిక్ష కాదని, రాజ్యాంగం కల్పించిన హక్కు అని గుర్తు చేశారు. నిజాంపట్నం తీర ప్రాంతం కాబట్టి మత్స్యకారులు వేటకు వెళితే 15 నుంచి 20 రోజులపాటు సముద్రంలో ఉండాల్సి వస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు ఆహారం చదువు వసతి కల్పించడం కోసం హాస్టళ్లు ఉపయోగపడుతున్నాయని, ఇంత ప్రయోజనం ఉన్న హాస్టళ్లను మూసివేస్తూ ఉంటే ఎస్ఎఫ్ఐ చూస్తూ ఊరుకోదని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా చొరవ తీసుకొని హాస్టల్స్ ప్రారంభమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, లేని క్రమంలో విద్యార్థులను తల్లిదండ్రులను కలుపుకొని ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నిజాంపట్నం మండల కార్యదర్శి శివ, నాయకులు నాంచారయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



నిజాంపట్నం తహశీల్దారు ఎం శిరీషకు వినతిపత్రం ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

గొర్రెలు, మేకల పెంపకందారుల

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5న విజయవాడలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఎపి గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు కోరారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం మండల కమిటీ సమావేశం నక్క గంగరాజు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఈ వత్తి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ వృత్తి ద్వారా వందల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయంగా సమకూరుతున్నట్లు తెలిపారు. అయితే గొర్రెలు, మేకల పెంపకం దారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవడం సమంజసం కాదన్నారు. జీవాలకు సీజనల్ వ్యాధులు సోకి నల్లగా పారతున్నట్లు తెలిపారు. జర్వం రావడంతో మేత మేయక నిరసించి చనిపోతున్నట్లు తెలిపారు. జీవాలకు వ్యాధులకు సంబంధించిన టీకాలు పశువైద్యశాలలో అందుబాటులో లేకపోవడం దారణమన్నారు. వైఎస్ఆర్ పశు నష్టపరిహారం నిధులు గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో దాదాపు రూ. 15 కోట్ల బకాయిలు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయి నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 90 శాతం సబ్సిడీతో షెడ్లు మంజూరు చేయాలన్నారు. 50 శాతం సబ్సిడీతో ప్రతి గొర్రెల కాపరికి రూ.5 లక్షల రుణం ఇవ్వాలన్నారు. మందులకు బడ్జెట్లో నిధులు పెంచాలని, జీవాల ఉత్పత్తికు అనుగుణంగా టీకాలు సరఫరా చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో టీకా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పశుపోషకుల సమస్యలను రాష్ట్ర సదస్సులో చర్చించి ప్రభుత్వపై ఒత్తిడి పెంచడానికి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని గొర్రెలు, మేకల పెంపకం దారులు ఎక్కువ సంఖ్యలో హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎపి గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నూతన క్యాలెండర్ పశుసంవర్ధకశాఖ ఎడిఎ డాక్టర్ బాలు నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకం దారుల జిల్లా నాయకులు గుమ్మా బాలనాగయ్య, గాలేశ్వరరావు, శంకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తోట తిరుపతిరావు

అన్నా క్యాంటీన్ నిర్వహణకు రూ 9.57 లక్షల విరాళం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో త్వరలో ప్రారంభంకానున్న అన్నా క్యాంటీన్ నిర్వహణలో ప్రజలు ,టిడిపి నాయకులను భాగస్వామ్యులను చేస్తూ టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విరాళాల సేకరణను ప్రారంభించారు. తొలిరోజు దాతలు రూ. 9,57,699 విరాళం అంద జేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చేంతవరకు ఎన్ని కోట్లు ఖర్చు అయినా అన్నా క్యాంటీన్ ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో అందరినీ భాగస్వాములు చేసేందుకు విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.


విరాళాలను లెక్కిస్తున్న టిడిపి నాయకులు

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

సంతనూతలపాడు రూరల్ : మండల పరిధిలోని ఎనికపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుంచి రామాలయం వరకూ నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచి తలారి వెంకట్రావు సోమవారం శంకుస్థాపన చేశారు. గడపగడపకూ కార్యక్రమంలో మంజూరైన రూ. 6.50 లక్షల నిధులతో ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాగేశ్వరరావు, పిఆర్ ఎఇ రవిబాబు, గ్రామ కార్యదర్శి రాధిక, నాయకులు తలారి కోటయ్య, కోతి కోటేశ్వరరావు, దుంపా శివారెడ్డి, రామచంద్రరావు, కె.ఎలమంద, సాంబయ్య, కె. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపనలో సర్పంచి వెంకట్రావు

ఫ్లెక్సీల వివాదంపై బాలినేనికి ఫిర్యాదు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరిలో నెలకొన్న ఫ్లెక్సీల వివాదంపై మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి వైసిపి నాయకుడు మూలె గోపాల్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. గోపాల్ రెడ్డి సోమవారం బాలినేనిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తాము కనిగిరి మండలం ఈదలవాగువద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దానికి అడ్డంగా సింగిల్‌విండో చైర్మన్ సంగు సుబ్బారెడ్డి మరో ఫ్లెక్సీని ఏర్పాటు చేపినట్లు తెలిపారు. ఫలితంగా వివాదంతలెత్తినట్లు తెలిపారు. ఈ విషయం గురించి పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. ఇటీవల ఇదే తరహా వివాదాలను స్థానిక నాయకులు సృష్టిస్తున్నారని తెలిపారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వైసిపి నాయకులు పార్టీకి దూరమయ్యే పరిస్థితి ఉంటుందని తెలిపారు. సమస్యను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషిచేస్తానని బాలినేని హామీ ఇచ్చిటన్లు మూలేగోపాల్ రెడ్డి తెలిపారు.


బాలినేనికి ఫిర్యాదుచేస్తున్న వైసిపి నాయకులు


హాకీ విజేతలను అభినందిస్తున్న నిమ్మల మోహనరావు

హాకీ విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అనకాపల్లి జిల్లా నక్కపల్లి లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ -19 విభాగంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్లో ప్రకాశం జిల్లా బాలికల జట్టు తతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా విజేతలకు కనిగిరి హాకీ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల మోహన్‌రావు పుష్పగుచ్ఛాలిచ్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ అండర్-19 సెక్రటరీ ఎం.ఆదినారాయణ, హాకీ ప్రకాశం కార్యదర్శి ఎ.సుందరరామిరెడ్డి, హాకీ ప్రకాశం అసోసియేషన్ సభ్యులు టి.రవికుమార్ పి.రవి, వై. మాధవరావు, కోచ్ అండ్ మేనేజర్ పి.నవీన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు


కుర్చీలాటలో పాల్గొన్న విద్యార్థినులు

విద్యార్థులకు ఆటల పోటీలు

ఒంగోలు కలెక్టరేట్ : సంక్రాంతి పండుగ సందర్భంగా కొప్పోలులోని చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం ఆటల పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా కుర్చీలాట, స్కిపింగ్, గోతాలతో గెంతులు తదితరులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ డి. వరదారెడ్డి, సిబ్బంది శ్రీనివాసరెడ్డి, దివి రామయ్య, గ్రామస్తుడు కోనంకి హనుమంతరావు, ఉపాధ్యాయులు పి. వీరరాఘవులు, కోడెల కోటయ్య, ఆదినారాయణరెడ్డి, యు. వెంకటేశ్వర్లు, కె. శ్రీనివాసరెడ్డి, సచివాలయ ఎఎన్ఎం రంగమ్మ, ఆశా వర్కర్లు బి. అరుణ, పద్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, పొదిలి ఎఎంసి మాజీ చైర్మన్ పివి.కష్ణారెడ్డి, తహశీల్దారు ప్రసాద్‌రావు, వైసిపి మండల కన్వీనర్ శంకర్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు చిన్నవెంకటరెడ్డి, రేగడపల్లి చిన్నారికట్ల సొసైటీ అధ్యక్షులు కె.వెంకటేశ్వర్‌రెడ్డి, కాశిరెడ్డి, నాయకులు కోటేశ్వరరావు, థామస్, పశు వైద్యాధికారి రాజ్యలక్ష్మి, మాజీ ఎంపిపి ఉడుముల రామనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- కొనకనమిట్ల


ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి భార్గవి

ప్రజాశక్తి 2023 నూతన క్యాలెండర్‌ను పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్. భార్గవి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ప్రజాశక్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- పొదిలి


వైవి సుబ్బారెడ్డితో తాళ్లూరు ఎంపిపి, జడ్‌పిటిసి

వైవి సుబ్బారెడ్డిని కలిసిన నాయకులు

తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి. సుబ్బారెడ్డిని తాళ్లూరు ఎంపిపి, జడ్‌పిటిసి తాటికొండ శ్రీనివాసరావు, మారం వెంకటరెడ్డి తిరుమలలో సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైకుంఠ దర్శనం అనంతరం వైవి. సుబ్బారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వైవి. సుబ్బారెడ్డిని కలిసిన వారిలో బెల్లంకొండవారిపాలెం సర్పంచి పోశం సుమలతశ్రీకాంత్‌రెడ్డి, దర్శి 2వ వార్డు కౌన్సిలరు విసి.రెడ్డి, నాయకులు యల్లమందారెడ్డి, కళ్యాణ్, కార్తీక్, యశ్వంత్ ఉన్నారు.

ప్రజాశక్తి-దర్శి


తిరుపతిలో వైకుంఠ ద్వారదర్శనం చేసుకున్న జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి కుటుంబం.

ప్రజాశక్తి -దర్శి


టిడిపిలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-అర్ధవీడు

గిద్దలూరు పట్టణానికి చెందిన 25 కుటుంబాల వారు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో టిడిపి మండల అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి వారి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో దాసరి రవి, మందా రాజేష్, నిర్మల జోసెఫ్, మందా బాబూరావు, ఆటో కమల్, నిర్మల అంజి,దాసరి విజయ్,దాసరి పవన్, కొరపాటి సూరి,శివ,దాసరి సూరి,సిరివెళ్ల వెంకటయ్య, దాసరి చిన్న సుందరయ్య, నిర్మల రవి, ఈర్లపాటి శాలెం, మందా రమేష్, మందా వెంకట దాసు, జి. కుక్కుడు, కొండమల డేవిడ్,మందా శేఖర్, దాసరి డేవిడ్, దార్ల పాండు, కొరపాటి సిమెన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పంటలను పరిశీలిస్తున్న ఎఒ

పంటలు పరిశీలన

ప్రజాశక్తి-పెద్దారవీడు

ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో సాగు చేస్తున్న మిరప, బొబ్బర్లు మినుము పంటలను ఎఒ కె.బుజ్జిబాయి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయంలో వినియోగించే మజ్జిగ, వెల్లుల్లి కషాయాల ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. రబీ సీజన్‌లో సాగు చేసిన రైతులు ఈ క్రాప్ నమోదు చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఆదిలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సలహా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గోవిందమాంబ జయంతి

ప్రజాశక్తి - దొనకొండ

స్థానిక ఆనంద ఆశ్రమంలో ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఆధ్వర్యంలో శ్రీ గోవిందమాంబ అమ్మవారి జయంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందమాంబ, వీరబ్రహ్మేంద్ర స్వామిని అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

5న ముఖాముఖి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో ఈనెల 5న విద్యుత్ వినియోగ దారులతో ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ మార్కాపురం డివిజన్ ఇఇ నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. ముఖాముఖి ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పద్మ జనార్ధనరెడ్డి పాల్గొంటారని తెలిపారు. మార్కాపురం డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఏమైన సమస్యలు ఉంటే ఆయన దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించుకోవాలన్నారు.


కలెక్టరేట్ వద్ద దీక్ష చేస్తున్న నాయకులు

కాపు రిజర్వేషన్లు అమలు చేయాలని దీక్ష

ఒంగోలు సబర్బన్ : కాపు రిజర్వేషన్ల కోసం దీక్ష చేస్తున్న కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య దీక్షకు మద్దతుగా జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు రాయిని రమేష్ బాబు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కాపు నేతలు మాట్లాడుతూ కాపులకు ఈడబ్ల్యుఎస్ కోటా కింద 5శాతం రిజర్వేషన్ల కేంద్రం పార్లమెంట్ సాక్షిగా ప్రకటించి ందన్నారు. రాష్ట్రంలోని జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం దాన్ని అమలు చేయకుండా కాపుల పట్ల అణిచివేత ధోరణిని అవలం బిస్తుందన్నారు. అందుకు నిరసనగా కాపు సంక్షేమ సేన నాయకులు హరిరామ జోగయ్య దీక్ష చేపట్టారని తెలిపారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీల మేరకు కాపులకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన ఉధృ తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు మలగా రమేష్, చిట్టెం ప్రసాద్, శిరీష, శ్రీనివాస్, మేడిశెట్టి సుబ్బారావు, మహేష్, మనోజ్, నరేంద్ర, కళ్యాణ్ ముత్యాల, నాని, అంజి, నారాయణ, కళ్యాణి, ఉష పాల్గొన్నారు.


ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న గ్రామస్తులు

పశువుల బీడును కాపాడాలని

ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-సిఎస్ పురం

పశువుల బీడు భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతూ సిఎస్‌పురం గ్రామస్తులు కనిగిరి ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 147/1లో ఎ681.60 సెంట్ల పశువుల మేత భూమి వివాదం కోర్టులో ఉందన్నారు. ఆ భూమిని కన్వర్షన్ చేసేందుకు తహశీల్దారు ఉన్నతాధికారులకు ఫైల్ పంపినట్లు సమాచారం వచ్చినట్లు తెలిపారు. ఈ ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డిఒ సందీప్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీరాం పద్మావతి, బి.వెంగయ్య, మాల కొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, బొబ్బురి రమేష్, పి.రవికుమార్, పోకల రవిచంద్ర, దేవెండ్ల తిరుపతయ్య, వెంకటాద్రి, తోట చిన్న, గ్రామస్తులు, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముక్కోటి వేడుకలు

ప్రజాశక్తి-మార్కాపురం

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మార్కా పురం పట్టణంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవుని ఆలయంలో చెన్నకేశవుడు విష్ణుమూర్తి అలంకారంలో ఉత్తర ద్వారాన దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లను ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ పెనుగొండ కేశవరావు, కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు వేద మంత్రాలతో నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే జనం ఉత్తర ద్వార దర్శనం కోసం క్యూ కట్టారు. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భ:గా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. **తర్లుపాడు :** తర్లపాడులోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించి తెల్లవారు జామున నుంచే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. అనంతరం స్వామివారిని గరుడ వాహనంపై పుర వీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ ఈదుల చెన్నకేశవరెడ్డి, అనువంశిక ధర్మకర్త జవాజి విజయభాస్కర రావు, ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి రమణాచార్యులు, ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి, రామసుబ్బారెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కసెట్టి వెంకటజగన్‌బాబు, ఆల్ ఇండియా ఆర్యవైశ్య అన్నదాన సత్ర సముదాయ జాయింట్ సెక్రెటరీ పోలేపల్లి జనార్ధన్, వాడేల కష్ణప్రసాదరావు, కోలగట్ల భాస్కరరెడ్డి, పొందూరు చెన్నకేశవరెడ్డి, గాయం లక్ష్మిరెడ్డి, దోగి పర్తి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీవెలుగొండ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారు ఉత్తరద్వార దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొనకనమిట్ల తహశీల్దారు ప్రసాదరావు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణ సేవాసమితి అధ్యక్షుడు కూనపులి శ్రీకాంత్‌శర్మ తహశీల్దారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఇఒ చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు,


మార్కాపురంలో బారులు తీరిన ప్రజలు


తర్లుపాడులో గరుడ వాహనంపై ఊరేగుతున్న వేణుగోపాలుడు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- కొత్తపట్నం

ఆంధ్రప్రదేశ్ పౌరాణిక రంగస్థల కళాకారులు ఒంగోలు సిబివిఎన్ రీడింగ్ రూమ్ వద్ద ఈనెల 7న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ పౌరాణిక రంగస్థల కళా కారుల ప్రమాణ స్వీకారానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ప్రముఖ పౌరాణిక రంగస్థల కళాకారులు నటుడు, కొత్తపట్నం ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, మాజీ ఎంపిపి లంకపోతు లక్ష్మి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి అంజిరెడ్డి మాట్లాడుతూ గతంలో పౌరాణిక నాటకాలు ప్రజలకు ఆనందాన్ని ఆహ్లాదాన్ని అందించినట్లు తెలిపారు. ప్రజలు కూడా వినోదాన్ని ఆస్వాదించినట్లు తెలిపారు. ప్రజల్లో ఇప్పటికీ నాటక రంగం బతికే ఉందని తెలిపారు. కరోనా సమయంలో పౌరాణిక నాటక కళాకారులు తీవ్ర ఇబ్బందులు పడినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరు ఎంపిపి విష్ణు శాంతారావు, జైరావు, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిపి


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్

ఉద్యోగాలకు 'పేస్' విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబిఎ చదువుతున్న 15 మంది విద్యార్థులు యగ్జాటిక్ లెర్నింగ్ సంస్థలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. రూ.6 లక్షల వార్షిక వేతనంతో యగ్జాటిక్ సంస్థ విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంబిఎ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉందని, భవిష్యత్తు కాలంలో విద్యార్థులు మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని మద్దిశెట్టి శ్రీధర్ ఆకాంక్షించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ మూర్తి, అడ్మిషన్స్ డైరెక్టర్ వీరాంజనేయులు, ఎ.రమణబాబు, ఎంబిఎ విభాగాధిపతి మేరీ జోన్స్, ప్లేస్ మెంట్స్ కో ఆర్డినేటర్ చల్లా చంద్రశేఖర్, కళాశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 123 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, ఎంపిటిసి మురుగుడు శ్రీనివాసరావు, ఎంఈఓ పులి లాజర్ చేతుల మీదుగా వీటిని అందించారు. వీటితో పాటు మరో 15 మంది ఉపాధ్యాయులకు కూడా ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం కాటూరు లక్ష్మీనారాయణ, ఎస్ఎంసి చైర్మన్ పలిమి కుసుమ కుమారి, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు, హేమసుందరరావు తదితరులు పాల్గొన్నారు.



భట్టిప్రోలులో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

చుండూరు: చుండూరు మండలం అంబేద్కర్ నగర్ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులంలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చుండూరు ఎంపీపీ జాలాది రుబేన్, అంబేద్కర్ నగర్ సర్పంచ్ మేడికొండూరి విజయభాస్కర్, ప్రిన్సిపాల్ కూరపాటి రమేష్ పాల్గొన్నారు. ఎంపిపి రుబేన్ మాట్లాడుతూ సంక్షేమంలో భాగంగా ముఖ్యమంత్రి విద్యార్థులకు మంచి పునాది వేస్తున్నారని, ప్రతి విద్యార్థికి స్కూల్ బ్యాగ్, షూస్, యూనిఫామ్ ఇస్తూ ప్రైవేటు స్కూలుకు దీటుగా గవర్నమెంట్ స్కూళ్లను తీర్చిదిద్దుతున్నారని అన్నారు. నాడు నేడుతో స్కూలు రూపురేఖలు మార్చారని ఎంపీపీ పేర్కొన్నారు.

బాపట్ల రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు అందిస్తున్న బైజూస్ ట్యాబ్‌లను బాపట్ల ఎంపిపి చిన్న పోతుల హరిబాబు విద్యార్థులకు అందించారు. సోమవారం బాపట్ల మండలం స్టువర్ట్ పురం గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నూతన సాంకేతిక విద్య కోసం ట్యాబ్‌లను అందించి ఉత్తమ నైపుణ్యం పెంపొందించేలా కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు బైజూస్ ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకొని నైపుణ్యం పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రైబల్ ఫౌండేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు దేవరకొండ రాము, ప్రిన్సిపాల్ సోమయ్య, సిబ్బంది రామకృష్ణ, ప్రసాద్, రవి, అంజలి, చంటి, వార్డెన్ ఎస్తేరు రాణి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూతనందిస్తాం

ప్రజాశక్తి-చినగంజాం

అంబేద్కర్ నగర్‌లోని ప్రతి పేద విద్యార్థికి అండగా ఉండి వారి ఉన్నతికి చేయూత నందిస్తామని అంబేద్కర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాత్రి చినగంజాం అంబేద్కర్ నగర్లోని ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చర్చి వద్ద ఏర్పాటుచేసిన ప్రార్థన సమావేశంలో ఉద్యోగులు మాట్లాడారు. అంబేద్కర్ నగర్లోని పేద కుటుంబాలలో జన్మించి, కష్టపడి చదివి అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు ఉన్నత స్థానంలో ఉన్నామని అన్నారు. తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకొని ఎంతో కష్టపడి పనిచేసి మిమ్మల్ని చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయరాదని పేర్కొన్నారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్1వ తారీఖు నుంచి జనవరి 1 వరకు జరిగిన కార్యక్రమాలన్నీ విజయ వంతంగా జరిగాయని అన్నారు. దైవ సేవకులు జాన్సన్, శ్రీనివాసరావు, లింకన్ బాబు, సమూయేలు దైవ వర్తమానాన్ని అందించగా క్యారల్స్ నిర్వాహకుడు మేకల మేషక్ బాబు పాటలు పాడారు. అంబేద్కర్ నగర్‌కు చెందిన దైవ సేవకులు తుళ్ళిమల్లి గాబ్రియేలు సతీమణి సుశీలమ్మను సభలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇటీవల అంబేద్కర్ నగర్లో ఉద్యోగాలు సాధించిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మార్పు చాణక్య, ఉపాధ్యాయుడు జ్యోతి సురేంద్ర, బ్యాంకు ఉద్యోగి జ్యోతి మౌనికలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం రేంజ్ సెంట్రల్ ఎక్సైజ్ కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్ మేడికొండ సూరిబాబు, బాపట్ల సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్, బొలిమేర నాగేశ్వరరావు, గుంటూరు స్టేట్ ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మేడికొండ రమేష్, ఒంగోలు ఆర్టీసీ డిపో కార్యాలయం ఉద్యోగి మేడికొండ ప్రేమ్ కుమార్, పోలీస్ శాఖ ఉద్యోగులు జ్యోతి వెంకటేశ్వర్లు పొదర్తి ఆనందబాబు, అడ్వకేట్ కట్టా శ్రీనివాసరావు, పాఠశాల ఉద్యోగి మేడికొండ కుమార్, రైల్వే ఉద్యోగులు చప్పిడి చక్రపాణి, మెంటా శేఖర్ బాబు, పోలీస్ ఉద్యోగి గుంటూరు వినయ్, ఆర్మీ ఉద్యోగి మేడికొండ కళాసాగర్, ఇర్వాన్, దార్ల పవన్, ఉపాధ్యాయురాలు భూపతి మేరీ శ్యామల, పాలిటెక్నిక్ కాలేజి ఉద్యోగి లిల్లీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు జడ్పీటీసీ గంగా భవాని మృతి

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు జడ్పీటిసి సభ్యురాలు కొల్లా గంగాభవాని(59) గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుండె నొప్పి రావటంతో గ్రామంలోనే వైద్యం చేస్తుండగా తుది శ్వాస విడిచారు. గంగా భవాని నాగులపాలెం గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. ఈమె భర్త సుభాష్‌బాబు జడ్పీటిసి సభ్యునిగా పని చేశారు. గంగా భవాని మామ కొల్లా రామయ్య పర్చూరు నియోజకవర్గం నుంచి 1955లో మొదటి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొల్లా సుభాష్‌బాబుకు స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి బివి కొండయ్యచౌదరి కుమారుడు స్వయానా బావ కావటంతో వీరి కుటుంబానికి రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. గంగాభవాని మృతి రాజకీయ నాయకులకు తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. పలువురు రాజకీయ నాయకులు విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి రామనాథంబాబు, మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి, రాష్ట్ర మార్కెటింగ్ సహకార శాఖ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్, రాష్ట్ర సంగీత నృత్య అకాడమీ డైరెక్టర్ యద్దనపూడి హరిప్రసాద్, ఉపసర్పంచ్ అడ్డగడ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. గంగాభవానీ అకాల మరణాన్ని చింతిస్తూ మండల పరిషత్ కార్యాలయంలో 2 నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ జి లక్ష్మీదేవి, కార్యాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.



గంగాభవాని మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న రామనాథంబాబు

వ్యకాస క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ముండ్లమూరు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా కమిటీ 2023 క్యాలెండర్‌ను మారెళ్ల గ్రామంలోని పచ్చాకు ముఠా కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల కోసం ఈ సంఘం పనిచేస్తుందని, సంఘం చేసిన పోరాటాలను ఆందోళనలను క్యాలెండర్ రూపంలో తీసుకువచ్చి ప్రజలకు తెలిసేలా సహాయపడుతుందని అన్నారు. ఉపాధి హామీ పని, కూలి రేట్ల పెంపు, ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని, స్థలం లేని వారికి ఇంటి స్థలం మూడు సెంట్లు ఇవ్వాలని అనేక పోరాటాలు చేసిందన్నారు. దాసి సుబ్బులు ముఠాలోని పచ్చి పొగాకు కార్మికులతో పని ప్రదేశంలో ఈ ఆవిష్కరణ జరగటం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరి, కోటేశ్వరరావు, శీను, సుబ్బులు, రామాంజమ్మ, కోటిలింగమ్మ, నరసమ్మ, జిర్రా శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కార్మికులు

ఈ-క్రాప్ చేయించుకోండి: ఏఒ

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలో వ్యవసాయం చేస్తున్న రైతులంతా వారు చేసిన పంటలను తక్షణమే ఈక్రాప్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి దేవరపల్లి సుబ్బారెడ్డి కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో చాలామంది రైతులు ఈ క్రాప్ చేయించుకోలేదని, రబీ సీజన్ ఈ క్రాపు చేస్తున్నామని తెలిపారు. ఈక్రాప్ చేయించుకోనందువలన రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఈ క్రాప్ చేయించుకోకపోతే ప్రభుత్వ లెక్కల్లో రైతులు వ్యవసాయం చేసినట్టు నమోదు కాదని, దీనివలన రైతులకు వచ్చే సబ్సిడీలు, రాయితీలు రావని తెలిపారు. పంట నమోదు చేయించుకోకపోవడం వలన పంట అమ్ముకోవాలన్నా కూడా ఇబ్బందులేనని ఆయన చెప్పారు. ఈక్రాప్ చేయించుకున్న వారి పంటలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. అందువలన రైతులంతా వెంటనే ఈ క్రాప్ చేయించుకోవాలని చెప్పారు. తక్షణమే రైతు భరోసా కేంద్రాల్లో ఈక్రాప్ చేయించుకోవాలని కోరారు.

సచివాలయ సిబ్బంది క్రమశిక్షణతో పని చేయాలి

ప్రజాశక్తి-పంగులూరు

సచివాలయ సిబ్బంది క్రమశిక్షణతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ఎంపీడీవో ఎంవి రమణమూర్తి కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సచివాలయ సిబ్బందితో జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ సకాలంలో ఆఫీసుకు రావాలని, ఇప్పుడు ముఖ హాజరు అమల్లోకి వచ్చినందువలన సమయానికి హాజరుకావాలని, లేకుంటే జీతం కట్ అవుతుందని అన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. బాపట్ల జిల్లా కొత్తగా ఏర్పడినందువలన అనేక సమస్యలు ఉన్నాయని, ఆర్థిక ఇబ్బందులు కూడా ఉన్నాయని, వాటిని అధిగమించేందుకు సిబ్బంది పని చేయాలని కోరారు. ప్రతిరోజూ కనీసం ఐదు బిల్లులైనా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ప్రజాశక్తి-రేపల్లె

బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బీసీ సంక్షేమ సంఘ నాయకులు శారద ఐటిఐ కాలేజీలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి శారద ఐటిఐ కరస్పాండెంట్ బడుగు వెంకట నారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు హాజరయ్యారు. అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడుతూ భారత దేశ ప్రథమ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని పేర్కొన్నారు. నిమ్న జాతి అభ్యున్నతికి, పూలే దంపతులు చేసిన కృషిని కొనియాడారు. మహిళలు అన్ని రంగాలలోనూ ఉన్నత స్థానంలో వుండేందుకు ఆనాడు పూలే దంపతులు చేసిన కృషి శ్లాఘనీయమని పేర్కొన్నారు. బడుగు వెంకట నారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ కోపనాతి నాగబాబు, యమినేని యానాదిరావు, మండే ప్రసాద్, మెరుగు నాగేశ్వరరావు, అన్నం, సుధ, బిసి నాయకులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం

ప్రజాశక్తి-నగరం

స్థానిక పెద్దవరం గ్రామంలో బూనీళారాజ్యలక్ష్మి సమేత రంగనాయక స్వామి వారి ఆలయంలో సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనంతో భక్తులు స్వామివారిని వేలాదిగా దర్శించుకున్నారు. ఉదయం నాలుగు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు ఈ సంవత్సరం దక్షిణావృత శంఖ తీర్థం వినియోగం జరిగింది. అనంతరం గ్రామంలో రథోత్సవం నిర్వహించారు. భక్తులకు కావలసిన పూర్తి సదుపాయాలు ఎండోమెంట్ వారు, ధర్మకర్తలు అందరూ కలసి తీర్థప్రసాదాలు సమకూర్చారు. అర్చకస్వాములు వచ్చిన భక్తులకు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరం మండల తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతి ప్రదానం

ప్రజాశక్తి-మేదరమెట్ల

మండలంలోని రావినూతల జిల్లా పరిషత్ పాఠశాలలో డిసెంబర్ 28, 29, 30 తేదీలలో నిర్వహించిన క్విజ్, కబడ్డీ, ముగ్గుల పోటీలలో విజేతలైన విద్యార్థులకు మండల విద్యాధికారి ఎల్ పున్నయ్య చేతుల మీదుగా బహుమతి ప్రదానం సోమవారం జరిగింది. క్విజ్ పోటీలో విజేతలైన వారికి మొదటి బహుమతిగా రూ.5,000, రెండో బహుమతిగా రూ.3,000, మూడో బహుమతిగా రూ.2000, అదేవిధంగా కబడ్డీ, క్విజ్ పోటీలలో విజేతలకు మొదటి బహుమతిగా రూ.1,500, రెండో బహుమతిగా రూ.1,000, మూడో బహుమతిగా రూ.500 ప్రదానం చేశారు. క్విజ్ బోర్డు కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూ.2,000 ఇచ్చారు. ఈ పోటీలలో బహుమతి నగదును చేబ్రోలు వీరబాబు రూ.10,000, పోనాటి శ్రీనివాసరావు రూ.5,000, బొంతు ప్రదీప్ రూ.5,000 ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారుసాల రామాంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-చీరాల

విద్యార్థులు దాతల సహకారాన్ని అందిపుచ్చుకుని చక్కగా చదువుకోవాలని విఠల్ నగర్ ఎస్ఆర్ఆర్ఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వీరాంజనేయులు పేర్కొన్నారు. చీరాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రతినిధి ఆలపాటి వేణుగోపాలరావు సహకారంతో పదోతరగతి విద్యార్థులకు అభ్యసనా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులతోపాటు క్లబ్ ప్రతినిధులు మాట్లాడారు. విద్యాదశలో పదో తరగతి ఎంతో కీలకమని చెప్పారు. లక్ష్యాన్ని ఎంచుకొని విద్యార్థులు చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తవ్వా రామకృష్ణ, మారుటూరి రాఘవేంద్రరావు, నేరెళ్ల రాముడు, పన్నెం మోహనరావు, దేవకి సుబ్బారావు, కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ హైవే వల్ల భూములు కోల్పోతున్న

రైతులకు పరిహారం చెల్లించాలి

రైతుసంఘం డిమాండ్

ప్రజాశక్తి-సిఎస్‌పురం

బెంగళూరు నుండి అమరావతి వరకు నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కారణంగా భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం నాయకులు కోరారు. సోమవారం మండలంలోని అంబవరం కొత్తపల్లి, రేగులచెలక, గుంతచెన్నంపల్లి, ఉప్పలపాడు, సిఎస్.పురం, పెద్దగోగులపల్లి, కె.అగ్రహారం రైతులతో కలిసి వివరాలు తెలుసుకున్నారు. రోడ్డు కోసం భూసేకరణ జరుగుతున్న క్రమంలో రైతులకు నిర్దిష్టంగా అవార్డు ప్రకటించకుండా అప్పగింత పత్రాలు అడుగుతున్నారని రైతులు నాయకులకు తెలిపారు. ఈ మొత్తం గ్రామాలలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం అందించాలని కోరారు. న్యాయమైన నష్టపరిహారం కోసం అధికారులను అడగటం కోసం ఈ నెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు కనిగిరి ఎన్‌జిఓ హోంలో రైతు సంఘం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించి.. అనంతరం కనిగిరి ఆర్‌డిఓను కలిసి వివరాలు తెలియజేయనున్నట్లు నాయకులు తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులందరూ 5వ తేదీ ఉదయం 10 గంటలకు కనిగిరి ఎన్‌జిఓ హోం వద్దకు రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ హనీఫ్, ఊసా వెంకటేశ్వర్లు, ఎస్.తిరుపతిరెడ్డి, ఎం.రత్నారెడ్డి, బి.జేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం అల్లాడుతున్నాం..

'ఇదేం కర్మ' కార్యక్రమంలో 'ఉగ్ర' దృష్టికి తెచ్చిన ప్రజలు

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండలంలోని పులిగుంట్లలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమ గ్రామంలో ఇంటింటికీ కుళాయి అని చెప్పి కాలువలు తీసి నీటిని ఇవ్వడం మరిచారని, ఫలితంగా వారు తీసిన కాలువల కారణంగా మరింత ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. ఈ విషయాన్ని గమనించిన ఉగ్ర మీ గ్రామంలో నీటి వసతి కల్పించేందుకు తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేసి మీకు నీరు అందిస్తానని హామీ


మాట్లాడుతున్న ఉగ్ర నరసింహారెడ్డి

ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మూడున్నర ఏళ్ళ సమయం తరువాత రూ.750 పింఛన్ పెంచి సంబరాలు చేసుకుంటే మాజీ సిఎం చంద్రబాబునాయుడు రూ.200 నుండి రూ.2 వేల వరకు ఏకంగా రూ.1800 పెంచిన సమయంలో ఎంత పండగ చేయాలని ప్రశ్నించారు. వైసిపి మరోసారి అధికారంలోనికి వస్తే రాష్ట్రం అదోగతి పాలవుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సిఎంగా చంద్రబాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఇంద్రభూపాల్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్‌రెడ్డి, మోటాటి సుబ్బారెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగ కాశయ్య, కేసరి రమణారెడ్డి, రావి శ్రీనివాసులు, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, గుంటక జయరామిరెడ్డి, గోనా ప్రతాప్, దేవ, బర్నబాసు, చంద్రశేఖర్‌రెడ్డి, పెరుగు శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిలిపేసిన పింఛన్లు పునరుద్ధరించాలి

కలెక్టరేట్‌ను ముట్టడించిన వికలాంగులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా నిలిపివేసిన వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు పునరుద్ధరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆనాల సురేష్ డిమాండ్ చేశారు. మందకష్ణ మాదిగ పిలుపు మేరకు సోమవారం విహెచ్‌పిఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిలిపివేసిన పెన్షన్లను పునరుద్ధరించాలని కోరుతూ వికలాంగులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. ముందుగా అంబేద్కర్ భవనం నుండి బయలుదేరి హెచ్‌సిఎం కళాశాల అంబేద్కర్ విగ్రహం వరకు వెళ్లి చర్చి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సుమారు రెండు గంటల సేపు కలెక్టర్ కార్యాలయం గేటు ముందు నిరసన తెలియజేశారు. వికలాంగులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించటంతో కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. అనంతరం విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనాల సురేష్ మాట్లాడుతూ చిన్నచిన్న కారణాలు చూపి పెన్షన్లను నిలిపివేయటం బాధాకరమైన విషయమన్నారు. వికలాంగులకు ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకొని


ముట్టడిలో పాల్గొన్న వికలాంగులు

పెన్షన్లు మరలా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విషయమై ముఖ్యమంత్రి స్పందించాలని లేకపోతే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో చలో అమరావతి పిలుపునిస్తామని హెచ్చరించారు. అనంతరం స్థానిక స్పందన సమావేశ మందిరం వద్ద కలెక్టర్‌ను కలిసి పెన్షన్ల విషయాన్ని వివరించారు. స్పందించిన కలెక్టర్ నిలిపివేసిన పెన్షన్లను తిరిగి పునరుద్ధరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు తొరటి ఆనంద్ మాదిగ, గుట్లపల్లి సాయిజనార్ధన్ పాల్గొన్నారు.

ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లకు లబ్ధిదారులను గుర్తించండి

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లకు లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం 'ఫిష్ ఆంధ్ర ప్రోగ్రాం'పై ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంఎస్‌ఎస్‌ఐ పథకంలో కో-బ్రాండింగ్ యూనిట్లను, ఫిష్ రిటైల్ ఔట్‌లెట్ల ఏర్పాటు చేయటానికి లబ్ధిదారులను గుర్తించాలన్నారు. జిల్లావ్యాప్తంగా చేపల వినియోగం డిమాండ్‌పై సర్వే చేయవలసిందిగా కోరారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారులను డిపిఒ గుర్తించాలని, పారిశ్రామిక ప్రాంతాలలో డిఐసి జిఎం, బస్టాండ్ స్థలాలను ఆర్టీసి రీజనల్ మేనేజర్‌ను కోరారు. లబ్ధిదారులకు బ్యాంక్‌లో ఆలస్యం కాకుండా త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని ఎల్‌డిఎం, పిడిసిసి బ్యాంకు సిఇఒ సత్యవతిని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి ఏ.చంద్రశేఖర్ రెడ్డి, డిఎఫ్‌ఒ, డిఆర్‌డిఏ పీడీ బి.బాబురావు, మెప్మా పీడీ టి.రవికుమార్, పిడిసిసి బ్యాంకు సిఇఒ సత్యవతి, ఎల్‌డిఎం యుగంధర్ రెడ్డి, డిపిఒ జివి నారాయణరెడ్డి, డిఐసి జిఎం, ప్రాజెక్ట్ ఎస్ఇ, ఎఫ్‌డిఓ రవికుమార్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతిని

ఘనంగా జరుపుకోవాలి: దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, యుగ పురుషుడు కీర్తిశేషులు నంద మూరి తారక రామారావు 27వ వర్ధంతిని ఘనంగా జరుపుకోవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. స్థానిక గుంటూరురోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా ఎన్టీఆర్ వర్ధంతి ఏర్పాట్లు, స్థలాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ తెలుగుజాతి ఉనికి, ఉన్నతి కోసం ఆయన పడిన ఆరాటం, చేసిన పోరాటం మరువలేనిదన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా అనేక సంక్షేమ పథకాలు రూపొందించిన రూపకర్తగా పేదవారి గుండెల్లో చిరస్థానం సంపాదించుకున్నారన్నారు. తెలుగు జాతి ఉన్నంత కాలం ప్రజలు ఎన్టీఆర్‌ను మరువలేరని అన్నారు. అలాంటి


స్థలాన్ని పరిశీలిస్తున్న దామచర్ల జనార్ధన్

యుగ పురుషుడు వర్ధంతి ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, వైవి సుబ్బారావు, కొఠారి నాగేశ్వరావు, టిడిపి రాష్ట్ర బిసి సాధికార సమితి సభ్యులు పిల్లుట్ల సుధాకర్ రావు, నాగబోయిన చలపతిరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కమ్మ వెంకటేశ్వర్లు, పెళ్లూరి చిన్న వెంకటేశ్వర్లు, బండారు మదన్, వేమూరి శ్రీను, కార్పొరేటర్ రవితేజ పాల్గొన్నారు.

కొండపి ఏఎంసి ఛైర్మన్‌గా శారద

ప్రజాశక్తి-కొండపి

కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కొండపికి చెందిన గోగినేని వెంకటేశ్వర్లు(జీవీ) సతీమణి శారద నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి సోమవారం ఉత్తర్వులు వచ్చాయి. వీరితో పాటు పాలకమండలి సభ్యులను కూడా నియమించారు. ఈ సందర్భంగా శారదను పలువురు అభినందించారు.


శారద

'మలినేని' మహిళా కళాశాలలో వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మలినేని గ్రూప్ అఫ్ కాలేజీలో నూతన సంవత్సర వేడుకలు, ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్ మలినేని లక్ష్మయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శింగరాయకొండ సబ్ ఇన్స్పెక్టర్ ఫిరోజ్ ఫాతిమా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ తనకు మలినేని కాలేజీతో చాలా అనుబంధం ఉందన్నారు. తన ఎస్ఐ పరీక్షను ఈ కాలేజీలోనే రాశానని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆర్.జయలక్ష్మి, ప్రిన్సిపాల్ ఏజికె.మూర్తి, ఎంబిఏ ప్రిన్సిపాల్ డాక్టర్ రాచకొండ శ్రీనివాసులు, ఏవో పి.వెంకటేశ్వర్లు, కనుమళ్ల సర్పంచ్ మలినేని ఇందిరమ్మ, వెంకటేశ్వర్లు, ఘట్టమనేని సుబ్బారావు, సింగయ్య పాల్గొన్నారు.


వేడుకలలో మలినేని లక్ష్మయ్య, ఎస్ఐ ఫాతిమా

● డిజిపికి ఎస్‌పిల శుభాకాంక్షలు





నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర డిజిపి కె.వి. రాజేంద్రనాథ్‌రెడ్డిని ప్రకాశం, బాపట్ల ఎస్‌పిలు మల్లికగర్గ్, వకుల్‌జిందాల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాశక్తి -ఒంగోలు క్రైం, బాపట్ల జిల్లా

అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ విజయకష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆన్‌లైన్‌లో స్పందనలో వచ్చిన అర్జీలను ప్రతిరోజూ పరిశీలించాలన్నారు. స్పందన అర్జీల విషయంలో అలసత్వం విడనాడాలన్నారు. అధికారులు జిల్లాలో సచివాలయాల పరిధిలో పనిచేసే ఉద్యోగుల హాజరును ఉదయం 10.30 గంటలకు పరిశీలించారు. అధికారులు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు జరుగుతున్న కార్యక్రమాలను పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామాల్లో నాడు-నేడు కార్యక్రమం కింద పాఠశాలల్లో అభివద్ధితో పాటు మెరుగైన విద్యను అందించాలన్నారు.


అర్జీదారుల సమస్యలు వింటున్న కలెక్టర్ విజయకృష్ణన్

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు రక్తహీనత లేకుండా పౌష్టికాహారం అందించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే ప్రతి పిల్లవాడికీ ఐదు కిలోల బియ్యం, పాలు, గుడ్డును తప్పనిసరిగా ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీశివజ్యోతి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్‌నాయక్, సిపిఒ భరత్‌కుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ హనుమంతరావు, వ్యవసాయ శాఖ జేడీ అబ్దుల్ సత్తార్, మత్స్యశాఖ జేడీ సురేష్, రవాణాశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ డి.ఎస్.ఒ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి, డి.ఇ.ఓ రామారావు, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయమ్మ పాల్గొన్నారు.